బీఆర్ఎస్ నుంచి వర్ని ఎంపీపీ బహిష్కరణ



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ని, ఫిబ్రవరి 25: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు వర్ని ఎంపీపీ మేక శ్రీలక్ష్మి, నాయకుడు మేక వీర్రాజును బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కల్లాలి గిరి, వెలగపూడి గోపాల్ తెలిపారు. మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు అధికార కాంక్షతో ఇతర పార్టీల్లో చేరుతున్నారని, అలాంటి వారితో పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లదని తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఎంపీపీని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జడ్పీటీసీ బర్దాపల్ హరిదాస్, వైస్ ఎంపీపీ దండ్ల బాలరాజు, మండల కో -ఆప్షన్ సభ్యుడు కరీం, రైతుబంధు సమితి మండల కన్వీనర్ సింగంపల్లి గంగారాం, విండో చైర్మన్లు నామాల సాయిబాబా, కనకారెడ్డి, ఎంపీటీసీ సాయిలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ జాతర

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 25: మండల కేంద్రంలో ఆదివారం పోలేరమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఏటా బ్రహ్మంగారి జాతర నిర్వహించిన తర్వాతి రోజు ఇక్కడ పోలేరమ్మ జాతర నిర్వహించడం ఆదవాయితీ. గుట్ట పైనున్న పోలేరమ్మ ఆలయంలో భక్తులు పూజలు చేసి అక్కడే వంటావార్పు చేశారు.

రేపు స్వర్ణోత్సవాల ముగింపు సభ

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి25: ఈ నెల 27న నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో నిర్వహించనున్న తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ స్వర్ణోత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని ఆసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ అన్నారు. పట్టణంలోని పెర్కిట్‌లో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సభకు బీడీ కార్మికులు తరలిరావాలని కోరారు. ఐఎఫ్‌టీయూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 25: ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ బోధన్ డివిజన్ ఇన్‌చార్జి అంజలి అన్నారు. బోధన్ పట్టణంలోని పీఆర్టీయూ భవనంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, వైద్యం తదితర సౌకర్యాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శివాజీ, రోహిత్, సంధ్య పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి25: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ శ్మశానవాటికలో ఆదివారం పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించినట్లు బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా తెలిపారు. మైనార్టీలకు పవిత్రమైన జగ్‌నేకి రాత్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు చదును చేయించినట్లు తెలిపారు.

ఖిల్లా రామాలయ బ్రహ్మోత్సవాలు సంపూర్ణం

ఖిల్లా రామాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 25 : డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో వారం రోజులుగా కొనసాగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారంతో సంపూర్ణమయ్యాయి. ఉదయం నాగవెల్లి, ద్వాదశ ఆరాధన, పుష్పయాగం, ఉద్వాసన బలి, భూతబలి, నివేదన తదితర కార్యక్రమాలు ప్రధాన అర్చకుడు సుమిత్‌శర్మ దేశ్‌పాండే ఆధ్వర్యంలో కొనసాగాయి. నాగవెల్లి కార్యక్రమంలో భాగంగా భక్తులు సీతారాముల విగ్రహాలను ఎత్తుకొని, రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. రాత్రి 8 గంటలకు ఏకాంత సేవతో ఉత్సవాలు సంపూర్ణమైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నల్లగుట్ట నర్సింహస్వామి ఉత్సవాలు..

ధర్పల్లి, ఫిబ్రవరి 25 : మండలంలోని దుబ్బాకలో మూడు రోజుల పాటు కొనసాగిన నల్లగుట్ట నర్సింహస్వామి ఆలయ వార్షికోత్సవాలు ఆదివారంతో సంపూర్ణమయ్యాయి. ఆదివారం స్వామివారి శోభాయాత్రను గ్రామంలో వైభవంగా నిర్వహించారు.

పలు ఆలయాల్లో ఉత్సవాలు, ప్రత్యేకపూజలు

మార్కండేయ ఆలయంలో విగ్రహ ప్రాణప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

సుభాష్‌నగర్/ ఖిలీల్‌వాడి, ఫిబ్రవరి 25 : నగరంలోని కోటగల్లీలో ఉన్న మార్కండేయ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా విగ్రహ ప్రాణప్రతిష్ఠాపనోత్సవాలు హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభమయ్యాయి. అనంతరం భక్తులకు ప్రవచనాలు చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈనెల 29 వరకు ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతాయని పద్మశాలీ సంఘ ప్రతినిధులు తెలిపారు.

శ్రీ ఆనందగిరి లక్ష్మీనృసింహస్వామి ఆలయ ఉత్సవాలు..

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 25 : మండలంలోని కొలిప్యాక్‌లో శ్రీ ఆనందగిరి లక్ష్మీనృసింహస్వామి ఆలయ ఉత్సవాలు ఆదివారం సంపూర్ణమయ్యాయి. అర్చకుడు దండాల మోహన్‌శర్మ ఆధ్వర్యంలో పూర్ణాహుతి, చక్రతీర్థం వైభవంగా నిర్వహించారు.

మార్కండేయ ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

కార్యక్రమంలో ఆలయ అర్చకులు దండాల మోహన్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ప్రశాంత్, వైస్‌చైర్మన్ గడ్డం ముత్తెన్న, మాజీ సర్పంచ్ గంగు బాలయ్య, మాజీ ఎంపీపీ హరితా శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేకపూజలు

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 25 : జిల్లాకేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో చండీ యాగం, కుంకుమార్చన నిర్వహించారు. హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతీస్వామి చేతుల మీదుగా నేడు (సోమవారం) అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి స్వర్ణ ఖడ్గ అలంకరణ, అన్నదానం తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

సైకిళ్లను పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ సభ్యులు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి25: పట్టణంలోని విద్యానగర్ కాలనీలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో పేద విద్యార్థినులకు రూ.50 వేల విలువ సైకిళ్లను వితరణ చేసినట్లు అధ్యక్షుడు పట్వారి గోపి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ హన్మంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. సభ్యులు పట్వారీ తులసి, విజయ సారధి, పద్మ మురళి తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని అక్షరధామ్ పాఠశాలలో జెన్‌పాక్ట్ కంపెనీ ఆదివారం నిర్వహించిన జాబ్‌మేళాను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. నిరుద్యోగ యువత కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రైవేటు ఐటీ కంపెనీలతో మాట్లాడి మెగా జాబ్‌మేళా నిర్వహిస్తానని చెప్పారు. - వినాయక్‌నగర్, ఫిబ్రవరి 25

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి

సారంగాపూర్, ఫిబ్రవరి 25 : చిరుధాన్యాలను పండించేందుకు భారత ప్రభుత్వం రైతులను ప్రోత్సహించాలని భారతీయ కిసాన్ సంఘ్ అఖిల భారత ప్రతినిధుల సభలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆ సంఘం ఆల్ ఇండియా కార్యదర్శి కొండెల సాయిరెడ్డి తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రంలోని కిషన్‌గఢ్‌లో మూడురోజుల పాటు కొనసాగిన అఖిల భారత ప్రతినిధుల సభ ఆదివారం ముగిసింది. ఈ సభకు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 1500 మంది సంఘ ప్రతినిధులు హాజరయ్యారు. కొర్రలు, సజ్జలు, జొన్నలు, రాగులు తదితర చిరుధాన్యాల ఉత్పత్తి పెద్ద మొత్తంలో సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడంతోపాటు పండించిన చిరు ధాన్యాలను విక్రయించడానికి మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రతినిధుల సభ అభిప్రాయపడిందని తెలిపారు. 60 వేల గ్రామాల్లో 40 లక్షల కిసాన్ సంఘ్ సభ్యత్వ నమోదు పూర్తయిందని తెలిపారు.

సభలో మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘ్ ఆలిండియా కార్యదర్శి కొండెల సాయిరెడ్డి

ధర్పల్లిలోని లిటిల్ హార్ట్స్ పదోతరగతి పాఠశాల విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు, లెక్చరర్ మహేశ్ విద్యార్థులకు ప్రణాళికతో చదవడం, పరీక్షలు రాసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. - ధర్పల్లి, ఫిబ్రవరి 25

కిడ్స్‌కేర్ సూపర్ స్పెషాలిటీ దవాఖాన ప్రారంభం

జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్

కంఠేశ్వర్, ఫిబ్రవరి 25 : నగరంలోని సరస్వతీనగర్‌లో నిర్మించిన కిడ్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ దవాఖానను ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ జె.రమేశ్ పవార్, డాక్టర్ జె.అనితా పవార్ అత్యాధునిక పరికరాలతో దవాఖానను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నవజాత శిశువులకు ఉచితంగా ఓపీ చూస్తామని డాక్టర్ రమేశ్ పవార్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ రజినీకాంత్ జాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా సీవోఈ సెట్

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 25 : ధర్మారం (బీ)లో ఉన్న గురుకుల సంక్షేమ ప్రతిభా కళాశాలలో ఆదివారం టీఎస్‌డబ్ల్యూఆర్ సీవోఈ సెట్ సెకండ్ లెవల్ స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. జిల్లాలోని రెండు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా 657 మంది విద్యార్థులకు 637 మంది హాజరైనట్లు ఆమె తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం

వర్ని/ ఇందల్వాయి/ఏర్గట్ల, ఫిబ్రవరి 25 : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. వర్ని మండలకేంద్రంలో ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి ఈర్నాల పంత్ కుమార్ (60) మృతిచెందాడు. చందూరు నుంచి బాన్సువాడ వైపు బైక్‌పై వెళ్తున్న పంత్ కుమార్ బైక్ అదుపుతప్పి కిందపడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణకుమార్ వెల్లడించారు.

ద్విచక్రవాహనంపై వెళ్తుండగా..

ఇందల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవీతండా వద్ద జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమార్ (30) అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కుమార్ నిజామాబాద్‌లో ఉంటున్న తన బావ వద్దకు వెళ్లి, తిరిగి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టింది. కింద పడిన కుమార్ తలపై నుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బైక్ ఢీకొని యువకుడు..

ఏర్గట్ల మండల కేంద్రం శివారులో బైక్ ఢీకొనడంతో దండెవోయిన సతీశ్ అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. సతీశ్ తన స్నేహితుడితో కలిసి నడుచుకుంటూ వెళ్తున్నాడు. అదే గ్రామానికి చెందిన గుర్రపు అజయ్ తన బైక్‌పై అతివేగంగా, అ జాగ్రత్తగా వచ్చి సతీశ్‌ను ఢీకొట్టాడు. దీంతో గాయాలపాలైన సతీశ్‌ను మెట్‌పల్లి దవాఖానకు తరలించగా డాక్టర్లు పరిశీలించి మృతి చెందాడని చెప్పారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సంక్షిప్తంగా..

- రుద్రూర్, ఫిబ్రవరి 25 : బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఇరిగేషన్ అతిథిగృహంలో రుద్రూర్ విండో మాజీ చైర్మన్ పత్తి రాము ఆదివారం సన్మానించారు.
- సుభాష్‌నగర్, ఫిబ్రవరి 25 : నగరంలోని ఎల్లమ్మగుట్టలో మెహర్‌బాబా జయంతిని ఆదివారం నిర్వహించారు. భక్తులు సంకీర్తనలు, సప్తవర్ణ పతాకావిష్కరణ, చిత్రప్రదర్శన, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రత్యేకపూజలు చేశారు.
- ఇందల్వాయి, ఫిబ్రవరి 25: లంబాడా హక్కుల పోరాట సమితి యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా లౌడ్య మహిపాల్ నియమితులయ్యారు. ఆయనకు జిల్లా నాయకులు చౌహాన్, మోహన్‌నాయక్ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు.
- ఇందల్వాయి, ఫిబ్రవరి 25 : మండలంలోని సిర్నాపల్లికి చెందిన కైరంకొండ శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. రైసింగ్ యూత్ సభ్యులు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం బాధితుడికి అందజేశారు.
- ఇందల్వాయి/ సారంగపూర్, ఫిబ్రవరి 25 : ఇందల్వాయిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్ ఆదివారం ప్రారంభించారు. రూరల్ మండలంలోని మల్లారంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు, గ్రామపెద్దలు ప్రారంభించారు. నిర్మాణ పనులకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షల చొప్పున మంజూరైనట్లు తెలిపారు.
- కోటగిరి, ఫిబ్రవరి 25 : మండలంలోని మిర్జాపూర్ క్యాంప్‌లో ఏర్పాటు చేసిన దివంగత సీఎం నందమూరి తారక రామారావు విగ్రహాన్ని నేడు (సోమవారం) ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 గంటలకు విగ్రహావిష్కరణ ఉంటుందని, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.
- రుద్రూర్, ఫిబ్రవరి 25 : మండలకేంద్రంలోని ఆటో యూనియన్ సభ్యులు సీఐటీయూలో జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. హిట్ అండ్ రన్‌లో పలు సెక్షన్లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.
- బోధన్, ఫిబ్రవరి 25: పట్టణంలోని బోధన్- రుద్రూర్ రహదారిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎంపీ అర్వింద్ సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. రాకాసీపేట్‌కు వెళ్లే రహదారిలోని రైల్వేగేట్ వద్ద ఉదయం 10 గంటలకు పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. రైల్వేగేట్ వద్ద ఆర్‌వోబీ పూర్తయితే ఇబ్బందులు తొలగుతాయని ప్రజలు అంటున్నారు.
- డిచ్‌పల్లి, ఫిబ్రవరి 25 : ఏబీవీపీ - టీయూ, ఎస్ఎఫ్‌డీ ఆధ్వర్యంలో స్వచ్ఛ క్యాంపస్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కళాశాల ఆవరణలో చెత్తను ఏరివేసి పరిసరాలను శుభ్రం చేశారు.

శివాలయంలో అదనపు కలెక్టర్ పూజలు

పూజలు నిర్వహించిన అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి25: పట్టణంలోని నవనాథ్ సిద్దేశ్వర శివాలయంలో ఆదివారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. శివాలయంతోపాటు దుర్గామాత ఆలయంలో పంచామృతా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్‌ను సన్మానించారు.

కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

మాక్లూర్, ఫిబ్రవరి25: రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని అఖిల భారత రైతుకూలీ సంఘం, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ అన్నారు. ఆదివారం మానిక్‌బండార్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలంటూ హర్యానా, ఢిల్లీ సరిహద్దులో రైతులు ఆందోళన నిర్వహించగా పోలీసుల కాల్పుల్లో రైతు మృతి చెందాడని అన్నారు. రైతు మృతికి కేంద్రం బాధ్యత వహించాలన్నారు. సమావేశంలో నాయకులు వేణు, గంగారాం, పోశెట్టి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నవీపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. శివాజీనగర్ శివారులో విరాళాలతో నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు రెండు రోజుల క్రితం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి ముదిరాజ్ కులస్తులు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. - నవీపేట, ఫిబ్రవరి 25

బోధన్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ హిదాయతుల్లా, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. - బోధన్, ఫిబ్రవరి 25

బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ భానుచందర్, లక్ష్మణ్, విఘ్నేశ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, విద్యార్థులు పాల్గొన్నారు. - బాల్కొండ, ఫిబ్రవరి 25

మాక్లూర్ మండలంలోని అడవి మామిడిపల్లి శివారులో ఉన్న శ్రీ అపురూప వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల నాలుగో రోజు ఆదివారం వివిధ పూజలు నిర్వహించారు. వేద పండితులు కుమార వెంకటాచారి, త్రిపాఠీ, చైతన్యస్వామి పండితులు గరుడ పటం పూజలు చేశారు. -మాక్లూర్, ఫిబ్రవరి 25

భీమ్‌గల్ పట్టణంలోని శ్రీ భారతి విద్యాలయంలో 2006-07లో టెన్త్ చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. - భీమ్‌గల్, ఫిబ్రవరి 25

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణ గ్రహీత పేరు మరియు చిరునామా: 1) **M/s ఎలక్ట్రానిక్స్ బజార్ ప్లాజా**, Mpl.No.5-6-6, ద్వారకానగర్, పోచమ్మ గల్లీ, నిజామాబాద్-503001. **భాగస్తులు: శ్రీమతి ప్రియా చందోక్ & శ్రీమతి షీతల్ చందోక్,** 2) **M/s ఎలక్ట్రానిక్స్ బజార్ ప్రీమియం**,షాప్ నం. 39 & 40, ఖిలీల్‌వాడి గ్రౌండ్ కాంప్లెక్స్, వినాయక్‌నగర్, హైదరాబాద్ రోడ్, నిజామాబాద్-503001. **(ప్రొపయిటర్ శ్రీ అమిత్ చందోక్)** 3) **శ్రీ అమిత్ చందోక్ తండ్రి సత్యపాల్ చందోక్,** డి.నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్, 4) **శ్రీమతి ప్రియా చందోక్ భర్త శ్రీ అమిత్ చందోక్,** డి.నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్, 5) **శ్రీ అమిత్ చందోక్ తండ్రి సత్యపాల్ చందోక్,** ఫ్లాట్ నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్, 6) **శ్రీమతి షీతల్ చందోక్ భర్త శ్రీ ఆశీష్ చందక్,** డి.నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్, 7) **శ్రీ ఆశీష్ చందోక్ తండ్రి సత్యపాల్ చందోక్,** ఫ్లాట్ నం. 503 & 504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **31-01-2024 నాటికి రూ. 3,46,44,044.69 పై. (రెండు భాతాలు)** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

శ్రీ ఆశీష్ చందోక్కు చెంది ఉండి 44.75 చ.గజాల అవిభాజ్య వాటాతో మొత్తం బిల్టప్ ఏరియా 1897 చ.అ., నిజామాబాద్, వినాయక్‌నగర్, గణేష్ కాలనీ, రోడ్ నం. 5, బ్లాక్ నం.1, వార్డ్ నం.1లో సర్వే నం. 344, 345లో ఫ్లాట్ నం.లు 1,2,3,4, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, 4వ అంతస్తు, నివాస ఫ్లాట్ నం. 503 & 504. **సరిహద్దులు:** తూర్పు: స్టెయిర్ కేస్ మరియు ఫ్లాట్ నం. 502, పడమర: ఖాళీ, ఉత్తరం: కామన్ కారిడార్ మరియు శ్రీమతి జి. భాగ్యలక్ష్మి యొక్క ఫ్లాట్ నం.లు 505, 506, దక్షిణం: ఖాళీ.

గమనిక: ఆస్తి రెండు భాతాలకు అనగా **M/s ఎలక్ట్రానిక్స్ బజార్ ప్లాజా & M/s ఎలక్ట్రానిక్స్ బజార్ ప్రీమియం**కు పొడిగించబడింది.

సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 9603/2002 @ జాయింట్ సబ్ రిజిస్ట్రార్, నిజామాబాద్. గూగుల్ కో-ఆర్డినేట్స్: 18.662686,78.108167

రిజర్వు ధర: రూ. 37,89,000/- బయానా: రూ. 3,79,000/- బిడ్ పెంపుదల: రూ. 38,000/-

తదుపరి వివరాలకు సంప్రదించండి: 9440865128

ఇ-వేలం తేది మరియు సమయం: 14.03.2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
(10 నిమిషాల అవధిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌స